## క్లుప్తంగా

### మండల ప్రత్యేక అధికారిగా ప్రేమకుమారి



క్రోసూరు: మండల ప్రత్యేక అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమకుమారి నియమితుల య్యారని ఇన్‌చార్జి ఎంపీడీవో పి.శివరామయ్య శుక్రవారం తెలిపారు. ఆ మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. ప్రేమకుమారి ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా ఎంపీపీ పెరుమాళ్లపల్లి కోటయ్య, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గార్లపాటి దాసు, యార్డు మాజీ చైర్మన్ డాక్టర్ మహ్మద్ షరీఫ్, కొండవీటి మస్తాన్‌రావు, హౌసింగ్ ఏఈ వెంకట్రావు తదితరులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

### యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలి



నకరికల్లు: సకాలంలో ఇళ్లు నిర్మించుకుంటే చెల్లింపులు కూడా త్వరితగతిన పూర్తి అవుతాయని ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి. బాలూనాయక్ అన్నారు. మండలంలోని చల్లగుండ్ల గ్రామంలో నిర్మాణదశగా ఉన్న గృహ నిర్మాణ పథకంలోని గృహాలను శుక్రవారం పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలు చేపట్టడంలో జాప్యానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులకు బిల్లులు సకాలంలో వస్తాయని, దశల వారీగా సంబధిత పత్రాలను అందజేసి బిల్లులు వస్తాయన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ షేక్ రసూల్ ,సిబ్బంది పాల్గొన్నారు.

### మాసశివరాత్రి పూజలు



నరసరావుపేట ఈస్ట్: రావిపాడురోడ్డు బాలయ్యనగర్‌లోని శ్రీకళ్యాణ సుందరేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మాస శివరాత్రిని పురస్కరించుకొని స్వామికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు అనంతరం ప్రత్యేక అలంకరణలు చేసి భక్తులను దర్శనానికి అనుమతించారు. సాయంత్రం శివస్వాముల ఆధ్వర్యంలో శివనామ పారాయణం నిర్వహించారు. ఆలయ అర్చకుడు కొమ్మాలపాటి మణికంఠశర్మ పూజాధికాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### అగ్ని ప్రమాదంలో రూ.లక్ష ఆస్తి నష్టం



వినుకొండ టౌన్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రేకుల ఇల్లు దగ్ధం కావడంతో రూ.లక్ష నష్టం వాటిల్లింది. వినుకొండ అగ్నిమాపక శాఖ ఇన్‌చార్జి అధికారి ఎం.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపిన వివరాలు.. పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులోని చేప బిల్డింగ్ వెనుక ఉన్న సిహెచ్. మారుతి కుమార్‌కు చెందిన రేకుల ఇంటిలో అగ్ని ప్రమాదం విషయాన్ని స్థానికులు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. ఘటనా స్థలానికి సకాలంలో చేరుకొని మంటలను అదుపులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదంలో విద్యుత్ మీటర్‌తో పాటు గృహోపకరణాలు, విద్యుత్ పరికరాలు కాలిపోయినట్లు వివరించారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



శావల్యాపురం: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ గల్లా రవికృష్ణ తెలిపిన వివరాలు.. నూజెండ్ల మండలం అయినోలు గ్రామానికి చెందిన షేక్ బాజీ కుటుంబ సభ్యులతో గుంటూరు ఆటోలో వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఆటోలో కుటుంబ సభ్యులు అందరు బయలుదేరగా, మృతుడు బాజీ ద్విచక్ర వాహనంపై స్వగ్రామం బయలుదేరాడు. ఈ క్రమంలో శావల్యాపురం సమీపంలో మార్కాపురం నుంచి విజయవాడకు వెళుతున్న గుంటూరు-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వినుకొండ వైపునకు వస్తున్న బైకును అతి వేగంతో ఢీకొట్టింది. ఘటనా స్థలంలోనే షేక్ బాజీ మృతి చెందాడు. నరసరావుపేట నుంచి వినుకొండకు వస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదం జరిగిన తీరు ఆరా తీశారు. ఆర్టీసీ బస్ డ్రైవరును, బస్సును పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికృష్ణ తెలిపారు.

# పేదల జీవితాల్లో వెలుగులు

- కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు
- హామీలన్నీ అమలు చేశాం.. ఆశీర్వదించండి
- మంత్రి అంబటి రాంబాబు



పట్టణంలోని 2వ వార్డులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని రెండవ సచివాలయం పరిధిలోని 2వ వార్డులో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కులాలు, మతాలు, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రభుత్వం అందిస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి పెద్ద కుమారుడిలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరిస్తూ సంక్షేమ ఫలాలను ఇంటింటికీ అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి కోట్ల రూపాయలు జమ చేస్తున్నారన్నారు. గత మూడు సంవత్సరాల్లో 95 శాతం పైగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేసిందని, మీ అందరి ఆశీర్వాదంతో తిరిగి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ముందుగా ఆయన గృహిణులు, వృద్ధులు, వికలాంగులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వలంటీర్ల సేవలపై ఆరా తీశారు.

**స్థానిక సమస్యల పరిష్కారం...**

స్థానికుల నుంచి వచ్చిన సమస్యలను విని సత్వరమే వాటి పరిష్కారం మార్గాలు చూపించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ. 20 లక్షల నిధులతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం , విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. పట్టణ స్థాయి నాయకులు, అధికారుల బృందంతో ఇంటింటికి తిరిగి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వార్డుల అభివృద్ధికి నిధులు సమీకరించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వార్డులో మొత్తం 337 కుటుంబాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధి బుక్‌లెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్ మాదిగొండ చంటీశ్వరి, కమిషనర్ కొలిమి షమ్మీ, యువజన నాయకుడు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, నాయకులు మాదిగొండ నారాయణ, కె.గగురవయ్య, దాసు, మాధవి, అశోక్, బేళ్ళ చిన్న శ్రీను, ఎమ్.వెంకటేశ్వర్లు, వరికల్లు కోటేశ్వరరావు, పెండెం బాబూరావు, జూపలి పాల్, షేక్ గని, సహరా మౌలాలి, వెలుగూరి శరత్, పలువార్డుల కౌన్సిలర్లు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, తదితరులు ఉన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా రాధారాణి బాధ్యతల స్వీకారం



స్పెషల్ ఆఫీసర్ రాధారాణిని సత్కరిస్తున్న మండల అధికారులు

బెల్లంకొండ: మండల ప్రత్యేక అధికారిగా పి.రాధారాణి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పల్నాడు జిల్లా సెరీకల్చర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆమె రెండవసారి మండలానికి స్పెషల్ ఆఫీసర్‌గా వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎంపీడీవో బి.వెంకటరెడ్డి, తహసీల్దార్ నిర్మల, వివిధ శాఖల ఏఈలు, సిబ్బంది శాలువాలతో ఆమెను సత్కరించారు. అనంతరం నందిరాజుపాలెం గ్రామంలో వివిధ శాఖల సిబ్బందితో కలసి పరిశీలించారు. గ్రామంలో ఫేజ్-2 ద్వారా పనులు చేపడుతున్న ఉర్దూ పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. హౌసింగ్ పథకంలో నిర్మాణాలు చేపట్టిన పలు ఇళ్లను పరిశీలించారు.

## ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ పి.కోటయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు

ఊటుకూరు(క్రోసూరు): ఊటుకూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పంచాయతీరాజ్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం ఆర్సీఎం చర్చి ఫాదర్ జోసఫ్ ప్రార్థనలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పి.కోటయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సహకారంతో ఎస్సీ కాలనీలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నంబూరు శంకరరావు ఎస్సీ కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంజిమాల సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు జె.శ్రీనివాసరెడ్డి, గర్నెపూడి సురేష్, సచివాలయ కన్వీనర్ టి.పేరయ్య, జె.రవికిరణ్, జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు దారులందరికి ఉపాధి పనులు



పని ప్రదేశంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్

నకరికల్లు: ఉపాధి కూలీలకు శ్రమకు తగిన వేతనం వచ్చేలా పని కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గంగవరపు జోసఫ్‌కుమార్ తెలిపారు. నకరికల్లులో చేపడుతున్న ఉపాధి పనులను శుక్రవారం పర్యవేక్షించారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఉదయం 7 గంటల కల్లా పని ప్రదేశానికి చేరుకుని ఇచ్చిన టార్గెట్ మేరకు పనిచేస్తే రోజుకు రూ. 250ల కూలీ వస్తుందన్నారు. కొలతల ప్రకారం పని చేస్తే శ్రమకు తగిన వేతనం లభిస్తోందని అన్నారు. మేట్‌లు ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ గ్రామంలోని జాబ్ కార్డుల వారందరికి పని కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, ఏపీఓ ప్రసాద్, టీఏలు, ఈసీలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో సామాజిక తనిఖీలకు రికార్డులు అందజేత



రికార్డులు అందించేందుకు సిద్ధం చేస్తున్న సిబ్బంది

సత్తెనపల్లి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సామాజిక తనిఖీల నిమిత్తం రికార్డులను అందజేసినట్లు ఎంపీడీఓ జీవీ సత్య నారాయణ చెప్పారు. శుక్రవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ పున్నపు నాయుడు, వారి బృందానికి రికార్డులను అందించామన్నారు. ఉపాధి హామీ పథకంలో సత్తెనపల్లి మండలానికి సంబంధించి 2020-21లో రూ.7,48,35,000 లకు పనులు జరిగాయని, దీనిలో మెటీరియల్ నిమిత్తం రూ.7,29,91,000 ఖర్చు చేశారన్నారు. 2021-22లో రూ.8,71,53,000 లకు పనులు జరిగాయన్నారు. శనివారం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి అనంతరం గ్రామాల్లో తనిఖీలకు వెళ్తారన్నారు. ఆయనతో పాటు ఏపీఓ వెంకట నారాయణ, సిబ్బంది ఉన్నారు.

## రహదారి భద్రతా నిబంధనలు పాటించాలి

**జిల్లా రవాణా శాఖ అధికారి పరందామరెడ్డి**



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా రవాణా శాఖ అధికారి పరందామరెడ్డి

నరసరావుపేట రూరల్: రహదారి భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా రవాణాశాఖ అధికారి టీకే పరందామరెడ్డి తెలిపారు. 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా జొన్నలగడ్డలోని తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు, బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సదస్సుకు హాజరైన పరందామరెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ రోజురోజుకు పెరిగిపోతున్న దృష్ట్యా రహదారి నిబంధనలు పాటిచడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని తెలిపారు. నిబంధనలు పాటించకపోవడం వలనే యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. మద్యానికి బానిస కావద్దని చెప్పారు. ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపటం ప్రమాదకరమని పేర్కొన్నారు. సదస్సులో మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, శ్రావ్య, కళాశాల ప్రొఫెసర్ ఎస్. రామారావు పాల్గొన్నారు.

**ఆర్టీసీ డ్రైవర్లు నిర్దేశిత ప్రాంతాల్లో బస్సులు ఆపాలి**

చిలకలూరిపేట టౌన్: ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ టీవీ నాగలక్ష్మి కోరారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన భద్రతా వారోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు నిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని, వాహనాలను నడిపే క్రమంలో సిగ్నల్స్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రయాణికులను ఎక్కించుకునే క్రమంలో నిర్దేశిత ప్రాంతంలోనే బస్సును నిలపాలని కోరారు.

## నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

అమరావతి: అమరావతి-2 సచివాలయం పరిధిలో ఈ నెల 21, 22, 23 తేదీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మాధురి తెలిపారు. శుక్రవారం ఆమె కార్యక్రమ వివరాలను వెల్లడించారు. సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావుతో పాటుగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొంటారన్నారు. గ్రామస్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరణ

సత్తెనపల్లి: మహిళ న్యాయవాది పై జరిగిన దాడికి నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించారు. కాకినాడ బార్ అసోసియేషన్‌కు చెందిన మహిళ న్యాయవాది పై డి అన్నపూర్ణ పై జరిగిన దాడికి నిరసనగా విధులు బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి చెప్పారు. దాడికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులున్నారు.

## లంకెలకూరపాడులో ఫ్యామిలీ డాక్టర్

లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): ఇంటింట వైద్యం ఫ్యామిలీ డాక్టర్ విధానమని పీహెచ్‌సీ వైద్యాధికారి పీ.రమాదేవి చెప్పారు. మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 126 మందికి వైద్య సేవలందించారు. అవసరమైన వారికి రక్తపరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి వద్దకు వెళ్లి మెరుగైన వైద్యసేవలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో వైద్యుడు వి.సూర్యప్రకాశరావు, ఎమ్ఎల్‌హెచ్‌పీ మనుతేజ, డీఈఓ రవితేజ, సూపర్‌వైజర్లు పీటర్ దానియేన్, భవానికుమారి, జోస్పిన్‌రాణి, నాగమల్లేశ్వరరావు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

నరసరావుపేట ఈస్ట్: విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ పిలుపునిచ్చారు. అరండల్‌పేటలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏఐటీయూసీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ ఉద్యమం ప్రారంభమై 600 రోజులైన సందర్భంగా ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు చేపట్టిన ఆందోళనలో ప్రజలు పాల్గొనాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బహుళజాతి సంస్థకు విశాఖ ఉక్కును కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఈనెల 27న విశాఖపట్నంలో జరగనున్న భారీ ర్యాలీలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోస్టర్‌ను విడుదల చేశారు.

## క్రికెట్ టోర్నీ విజేత రొంపిచర్ల టీమ్



రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెంలోని ఏపీ మోడల్ స్కూల్ అండ్ కాలేజీ క్రీడా ప్రాంగణంలో మర్రిచెట్టుపాలెం ప్రీమియం లీగ్ పేరుతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. పోటీలలో మొదటి బహుమతి రొంపిచర్ల టీమ్‌కు రు.25,000, ద్వితీయ బహుమతి రెడ్డిపాలెం టీమ్‌కు రు.15,000, తృతీయ బహుమతి మునమాక టీమ్‌కు రు.10,000 దక్కించుకున్నాయి. అదే విధంగా మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్‌గా ఎంపికైన గోపిచంద్‌కు రు.3,116, బెస్ట్ బ్యాట్‌మెన్‌గా ఎంపికైన గంటా రవికి రు.2,116, బెస్ట్ బౌలర్‌గా ఎంపికైన రామిరెడ్డికి రు.2,116 నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి.రవినాయక్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ మారూరిపద్మ ఉపవిద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు



బొల్లవరంలో పోటీ పడుతున్న విద్యార్థినులు

**ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు**

బొల్లవరం(ముప్పాళ్ళ): విద్యార్థులు విద్యార్థి దశ నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని సత్తెనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి వి.వెంకటేశ్వరరావు చెప్పారు. మండలంలోని బొల్లవరం గ్రామంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాస్థాయి టెన్నికాయిట్ అండర్-14, అండర్-17 బాలురు, బాలికల జిల్లా జట్టు ఎంపిక పోటీలు శుక్రవారం జరిగాయి. పోటీలను ఎంపీపీ మారూరిపద్మ, జెడ్పీటీసీ శిరిగిరిచంద్రకళతో కలిసి సత్తెనపల్లి డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి వి.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానంగా భావించినప్పుడే ఉన్నత స్థితికి చేరుకుంటామన్నారు. చదువుతో పాటుగా ఆటలపైన మక్కువ చూపాలని సూచించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 17 నియోజకవర్గాలకు చెందిన సుమారు 95 మంది బాల, బాలికలు పోటీల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ఈ నెల 27న కృష్ణా జిల్లా జి.కొండూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బద్దిగంపూజితారెడ్డి, తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్, ఎంపీడీఓ పి.పుట్టారెడ్డి, ఎస్.జీ.ఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, సహాయ కార్యదర్శి ఏ.శ్రీరామిరెడ్డి, ఎపీఎస్‌పీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎమ్.సాంబశివరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.ఎమ్.సుభాని, ఎస్.కె.ఎండీ.రియాజ్, పుల్లయ్య, సుబ్రమణ్యం, శ్రీనివాసరెడ్డి, చిన్నయ్య, శివగోవర్థని, ఉమాదేవి, రవిరాజు, వై.రాణి, మధుబాబు, ప్రసాదు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తిరుపతయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు బద్దిగంశివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన బాల, బాలికలను అభినందించారు.

**అండర్-14 జిల్లా బాలుర జట్టు.....**

జి.రోహిత్‌సాగర్(ఏ.ఎమ్.జీ,చిలకలూరిపేట), పి.మల్లిఖార్జునరావు(ఎస్.వి.వి.ఆర్,నకరికల్లు), ఎమ్.అనిల్‌కుమార్(ఎస్.బీ.ఆర్.ఎమ్.పీ, నరసరావుపేట), వి.హర్షవర్ధన్ (జెడ్పీహెచ్ఎస్,బొల్లవరం), సీ.హెచ్.కోటేశ్వరరావు(జెడ్పీహెచ్ఎస్,బొల్లవరం) లు ఎంపికయ్యారు.

**అండర్-14 జిల్లా బాలికల జట్టు...**

ఎస్.కె.సమీర(జెడ్పీహెచ్ఎస్, జంపని), డి.నవ్య(కేజీబీవీ,ముప్పాళ్ళ), కే.దీప్తిసురేఖ(జెడ్పీహెచ్ఎస్,జంపని), వి.సుమ(ఏపీఎమ్ఎస్,చీకటిగలపాలెం), ఏ.పావని(ఏపీఎమ్ఎస్, చీకటిగలపాలెం) లు ఎంపికయ్యారు.

**అండర్-17 జిల్లా బాలుర జట్టు....**

ఆర్.చరణ్‌తేజ(ఎస్‌విఆర్ఆర్ జెడ్పీహెచ్ఎస్, నకరికల్లు), ఏ.జయప్రకాష్(జెడ్పీహెచ్ఎస్,కండ్లకుంట), సీహెచ్‌తిమోతి(జెడ్పీహెచ్ఎస్,బొల్లవరం), ఎస్.కె.సమీర్(జెడ్పీహెచ్ఎస్,మాదల), ఎస్.వీరేంద్ర(జెడ్పీహెచ్ఎస్,ముప్పాళ్ళ) లు ఎంపికయ్యారు.

**అండర్-17 బాలికల జిల్లా జట్టు...**

సీహెచ్‌శ్రావణి(జెడ్పీహెచ్ఎస్,బొల్లవరం), వి.కుమారి(జెడ్పీహెచ్ఎస్, బొల్లవరం), జె.మహి(జెడ్పీహెచ్ఎస్, జంపని), బి.అభినయశ్రీ(హార్డ్‌హై స్కూల్, నరసరావుపేట), పీ.అనూష(జెడ్పీహెచ్, శంకరభారతిపురం) లు ఎంపికయ్యారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**మండల ప్రత్యేకాధికారి మురళి**



నీలేశ్వరపాలెంలో గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి మురళి

అచ్చంపేట: జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ఐ.మురళి లబ్ధిదారులకు సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి అయిన ఐ.మురళి శుక్రవారం మండల ప్రత్యేకాధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ప్రత్యేకాధికారిగా ఉన్న సీహెచ్ ఆంజనేయులు బదిలీపై వెళ్లారు. చార్జి తీసుకున్న వెంటనే మండలంలోని నీలేశ్వరపాలెంలోని జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. వెంటనే విద్యుత్, రోడ్లు, నీరు, డ్రైనేజీ తదితర సదుపాయాలను సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలను చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. దశలవారీగా ఎప్పటికప్పుడు బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏడీఈ వి.హనుమంతరావు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వినోద్, పంచాయతీరాజ్ ఏఈ శేషప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**తహసీల్దార్ భవానిశంకర్**

ముప్పాళ్ళ: ఈ నెల 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లోను నిర్వహించి విజయవంతం చేయాలని తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్ తెలిపారు. స్థానిక ఆర్బీకేలోని సమావేశ మందిరంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పై బూత్‌లెవల్ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల దినోత్సవం నిర్వహించాలన్నారు. అందులో సీనియర్ సిటిజన్స్ హాజరయ్యేలా చూడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు నూతన ఓటు నమోదు చేయాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాదు, ఇన్‌చార్జ్ ఆర్ఐ ఆంజనేయులు, ఆయా గ్రామాల బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్

నకరికల్లు: హిందూ, ముస్లీం ఐక్యత కోసం, స్వాతంత్ర్య భారతావని కోసం పోరాటం చేసిన యోధుడు ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ అని వక్తలు కొనియాడారు. స్వాతంత్ర్య సమర యోధుడు, భారత రత్న, సరిహద్దు గాంధీగా పేరుగాంచిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ వర్ధంతిని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ పలు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నకరికల్లులో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి భారతదేశం పేషావర్‌లోని జన్మించిన అబ్దుల్ గఫార్ ఖాన్ మహాత్మాగాంధీతో పాటు ఎన్నో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా 1929లో ప్రతిఘటన ఉద్యమాన్ని స్థాపించారన్నారు. విభజన సమయంలోను హిందూ ముస్లిం ఐక్యత కోసం పాటుబడిన సమైక్యవాది గఫర్ ఖాన్ అని అన్నారు. స్వరూప సిద్ధాంతాలకు మహాత్మాగాంధీతో కలిసి సన్నిహిత స్నేహం ఏర్పడిన కారణంగా సరిహద్దు గాంధీగా పేరుగాంచారన్నారు. కార్యక్రమంలో ముస్లిం అసోసియేషన్ జిల్లా కార్యదర్శి షేక్ సైదా, పీడీఎం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, కరాలపాటి సైదావలి, వినుకొండ నాగూల్‌మీరా, షేక్ నాగూర్‌వలి, నాడాల సైదా, గార్లపాటి హుస్సేన్, బి.మహేష్, బి.నాగరాజు, కే.ఏసుదానం తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలులో అధికారులు కీలకపాత్ర పోషించాలి

**మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి**



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి

శావల్యాపురం: ప్రభుత్వ పథకాలు అమలు తీరులో అధికారులు కీలకపాత్ర పోషించాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా షెడ్యూల్ తెగల సంక్షేమ సాధికారిత అధికారి లోతేటి వరలక్ష్మి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరు ఆదేశాలు మేరకు మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అధికారుల అందరూ సమన్వయంతో విధులు నిర్వహించి అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా క్షేత్రస్థాయిలో బాధ్యత వహించాలని కోరారు.